క్లుప్తంగా

నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక

ఐరాల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మహేష్‌కుమార్ తెలిపారు. కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరవుతారన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా తెలియజేయాలని సూచించారు.

ఆటో యూనియన్ సభలను విజయవంతం చేద్దాం


మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

ఐరాల: చిత్తూరు జిల్లా ఆటో యూనియన్ మొట్టమొదటి మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ఆటో యూనియన్ నాయకుడు విజయ్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు దాసరిచంద్ర పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ చిత్తూరు నగరం మ్యాంగో మార్కెట్ వద్ద నిర్వహించనున్న మహాసభలను జయప్రదం చేయాలన్నారు. అనంతరం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద స్థానిక మండల ఆటో యూనియన్ నాయకులు ఆదినారాయణ, మోహన్, బాబు, శివతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు.

రైతులను విస్మరిస్తే పుట్టగతులుండవు


మాట్లాడుతున్న కాటమయ్య

పలమనేరు: రైతులను విస్మరిస్తే బీజేపీకి పుట్టగతులుండవని ఏపీ రైతు సంఘ నాయకులు కాటమయ్య హెచ్చరించారు. రైతాంగ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పలమనేరులో బైక్ ర్యాలీని నిర్వహించారు. నేతలు జనార్దన్, ఉమాపతి, మునిరత్నం, గౌరి, చెన్నకేశవులు పాల్గొన్నారు.

బంగారుపాళెం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు


చిత్తూరు: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న ఎంపీడీఓ


తవణంపల్లె : జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు భారతి


చిత్తూరు: జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో డీఐజీ గిరిబాబు, డీఆర్ ఏవీఆర్ మూర్తి


ట్రాన్స్‌కో ఎస్ఈ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్


గణతంత్రం.. నింగికెగిరిన త్రివర్ణం




ఐరాల: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ ధనలక్ష్మి, యాదమరి తహసీల్దార్ కార్యాలయంలో.., కాణిపాకంలో జెండా ఎగుర వేస్తున్న ఈవో పెంచల కిషోర్

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు నగరంలోని డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట వైద్యాధికారులు, సిబ్బంది జెండా ఎగురవేసి వందనం చేశారు. డీఎంహెచ్ఓ సుధారాణి, డీఐఓ హనుమంతరావు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు జెండాను రెపరెపలాడించారు. పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంఈవో సెల్వారాజ్, ఎంపీటీసీ ప్రతిమారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సంపత్, దిలీప్ పాల్గొన్నారు. యాదమరి మండలంలో తహసీల్దార్ పార్థసారథి ఎంపీడీఓ వేణు తమ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసి వందనం చేశారు.

కాణిపాకంలో..

కాణిపాకంలోని ఈవో కార్యాలయం వద్ద ఈవో పెంచల కిషోర్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. గాంధీజీ చిత్రపటానికి పూజలు చేసి, నివాళులర్పించారు. అధికారులు, సిబ్బందికి స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవోలు రవీంద్రబాబు, కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, సిబ్బంది కోదండపాణి, వాసు, బాల రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

ఐరాల: మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తహసీల్దార్ మహేష్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ధనలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నవెంకటంపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మహనీయుల వేషధారణతో అలరించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మహనీయుల త్యాగఫలం

బంగారుపాళెం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో ఎంపీపీ అమరావతి, తహసీల్దార్ బాబురాజేంద్ర ప్రసాద్, ఎంఆర్‌సీ వద్ద ఎంఈఓలు నాగేశ్వర్‌రావు, రమేష్‌బాబు, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ శ్రీనివాసులు, పెన్షనర్ భవనం వద్ద మండల అధ్యక్షుడు కష్టయ్య, ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శిరీష, పీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వందనాత్రిపాఠి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాజేంద్ర, స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75 ఏళ్లు పూర్తయిన పెన్షనర్లను సత్కరించారు. దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

చిత్తూరు కార్పొరేషన్: జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డీఐజీ గిరిబాబు, డీఆర్ ఏవీఆర్ మూర్తి, జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి శర్మ, ఉపగ్రంథాలయాధికారి లలిత, ట్రాన్స్‌కో ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ జెండా వందనం చేశారు. క్లాస్–4 ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు జెండా వందనం చేశారు.

తవణంపల్లె: మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యురాలు భారతి, ఎంపీడీఓ రెడ్డిబాబు జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, పంచాయతీ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జెండాను ఎగుర వేసి గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

గుడిపాల: మండలంలోని ఆయా కార్యాలయాల వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ శివరాజన్, వసంతాపురం సచివాలయం వద్ద సర్పంచ్ రజనీకాంత్, పీహెచ్‌సీలో డాక్టర్ సంధ్య, సింగిల్ విండో కార్యాలయంలో సీఈఓ పట్టాభి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రామ్మోహన్, బొమ్మసముద్రం జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ శరత్‌చంద్రశేఖర్‌తోపాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

రక్తదాన శిబిరం

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్తూరు నగరం మైదా ఫ్యాక్టరీ సమీపంలో ఆదివారం స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 50 మంది వరకు రక్తదానం చేశారు. అనంతరం ఫౌండేషన్ నిర్వాహకులు మనోజ్‌రెడ్డి, సోమురెడ్డి, రెడ్డి సాయి, హరీష్, వివేక్, అఖిల్, ప్రవీణ్, సాయి క్రిష్ణ, శివరెడ్డి, సదాం, గౌతమ్, వినోద్, అఖిల్ చౌదిరి దాతలకు పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు.


చిత్తూరు: రక్త దాతలకు పండ్లు, జూస్ ఇస్తున్న నిర్వాహకులు






క్లాస్-4 ఉద్యోగుల కార్యాలయం వద్ద రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, గుడిపాల: వసంతాపురంలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ రజనీకాంత్, బొమ్మసముద్రం కళాశాలలో ప్రిన్సిపల్ శరత్‌చంద్రశేఖర్, సింగిల్‌విండో కార్యాలయంలో సీఈఓ పట్టాభి

ఇంటికో ఉద్యోగం ఏదీ..?

- ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం హామీ
- ఏడు నెలలు గడిచినా పోస్టుల భర్తీ చేపట్టని వైనం
- ఆచూకీ లేని నిరుద్యోగ భృతి
- మండిపడుతున్న నిరుద్యోగులు



‘మేము అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తాం. ముఖ్యంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అలా కానిపక్షంలో నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. యువత కళలను సాకారం చేసే బాధ్యత మాది.. యువతకు మేమిచ్చే అద్భుతమైన కానుక ఇదే. తమ్ముళ్లూ.. కూటమిని గెలిపిస్తే ఇవన్నీ నెరవేరుతాయని గుర్తుంచుకోండి’ అని చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ఎన్నికల్లో ఊదరగొట్టారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా ఒక ఉద్యోగమూ ఇవ్వలేదు. నిరుద్యోగ భృతి ఊసే లేదు. దీంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

కాణిపాకం : ఎన్నికల ముందు చంద్రబాబు అండ్ కో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేసింది. అందులో సూపర్ సిక్స్ పేరుతో ఊదరగొట్టారు. అలాగే ఇంటికో ఉద్యోగం, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చాక వాటి ఊసే లేదు. పూతలపట్టు నియోజకవర్గంలో 153 పంచాయతీలున్నాయి. వాటిలో 1,05,055 కుటుంబాలు ఉన్నాయి. పూతలపట్టు, ఐరాల మండలాల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు సుమారు 10 వేల మందికిపైగా ఉన్నారు. వారు కూటమి ప్రభుత్వం చెప్పినట్టు ఉద్యోగాలు వస్తాయని, నోటిఫికేషన్లు విడుదల చేస్తారని ఆశతో వివిధ ప్రాంతాల్లో గదులు అద్దెకు తీసుకుని వేలాది రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకుంటున్నారు. షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ శిక్షణకు రూ.20 వేల నుంచి రూ.లక్ష వరకు ఫీజులు చెల్లిస్తున్నారు. నెలలు గడుస్తున్నా నోటిఫికేషన్లపై ప్రభుత్వం నుంచి స్పష్టత కొరవడటంతో వారిలో ఆశలు సన్నగిల్లుతున్నాయి. ముఖ్యంగా అధిక శాతం మంది అభ్యర్థులు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారు కావడంతో అద్దెలు, కోచింగ్ ఫీజు చెల్లించడానికి నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేదంటూ అడపాదడపా పాలకులు చేస్తున్న ప్రకటనలపై నిరుద్యోగుల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయి. నోటిఫికేషన్ ఇవ్వలేని పరిస్థితి ఉన్నప్పుడు నిరుద్యోగ భృతి అయినా ఇవ్వాలని వారు కోరుతున్నారు.

టీచర్ పోస్టులను భర్తీ చేయాలి



నేను 2017లో డీఎడ్ పూర్తి చేశా. టెట్‌లో కూడా మంచి మార్కులు వచ్చాయి. డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నా. ఎన్నికలప్పుడు మెగా డీఎస్సీ ఇచ్చి తీరుతామని కూటమి నేతలు ప్రకటించారు. నో టిఫికేషన్ ఇచ్చేవరకు భృతి అయినా ఇవ్వాలి. ప్రస్తుతం కోచింగ్‌కు వెళ్లాలనుకున్నా చేతిలో చిల్లి గవ్వ కూడా లేని పరిస్థితి మాది.

– అరుణ కుమారి, నిరుద్యోగి, తవణంపల్లె

జాబ్ క్యాలెండర్ ఇవ్వాలి



నేను 2021లో ఎంఎస్ అగ్రికల్చర్ పూర్తి చేశా. ఉద్యో గం కోసం వెతుకుతున్నా. ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తామని కూటమి నేతలు గట్టిగా ప్రచారం చేశారు. నమ్మి ఓట్లు వేశాం. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తికావస్తోంది. ఇంత వరకు జాబ్ క్యాలెండర్ ఇవ్వలే దు. నిరుద్యోగ భృతి అయినా ఇస్తే బాగుంటుంది. ఉద్యోగాలు దొరక్క బెంగళూరు వెళుతున్నారు.

– గౌతమ్, నిరుద్యోగి, తవణంపల్లె

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి



నిరుద్యోగ భృతి అమలుకు 22 నుంచి 35 ఏళ్లలోపు వారే అర్హులని చెబుతున్నారు. 22 ఏళ్లలోపు వారు ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సులు పూర్తి చేసి ఉద్యోగాలకు శిక్షణ పొందుతున్నారు. నిబంధనలు పెడితే వందలో 90 శాతం మంది అనర్హులుగా మిగులుతారు.ఇక్కడ ఉద్యోగం దొరక్క అరబ్ దేశానికి వెళదామని నిర్ణయించుకున్నాను.

– కౌశిక్, నిరుద్యోగి, తవణంపల్లె

కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి



నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిరసన వ్యక్తం చేశారు. నగరంలోని గాంధీ విగ్రహం వద్ద ఆదివారం నిరసన తెలిపిన నాయకులు నాగరాజన్, గంగరాజు, సురేంద్ర మాట్లాడారు. రైతులకు నష్టం కలిగించే నల్ల చట్టాన్ని తీసుకురావడం దారుణమన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఉపాధి హామీ పథకం కూలీలకు రోజు రూ.700 ఇవ్వాలన్నారు. ఏనుగుల దాడుల నుంచి కాపాడాలని కోరారు. నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరిధర్‌గుప్తా, మురళి, గంగరాజు, ఆరోగ్యదాసు, వినోద్, చంద్ర, రమాదేవి, విజయ్‌కుమార్, విజయగౌరి, కుమారి, కోమల, కవిత, రఘు తదితరులు పాల్గొన్నారు.

వీర జవాన్ కార్తీక్‌కు యువత నివాళి


వీరజవాన్ కార్తీక్‌కు నివాళులర్పిస్తున్న యువకులు

బంగారుపాళెం: జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఎదురు కాల్పుల్లో అశువులు బాసిన ఎగువ రాగి మానుపెంట గ్రామానికి చెందిన వీరజవాన్ కార్తీక్‌కు ఆదివారం బంగారుపాళెం దళితవాడకు చెందిన యువత నివాళులర్పించారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద వీరజవాన్ కార్తీక్ చిత్రపటానికి పూలమాలవేసి, వెలుగుతున్న క్యాండిల్స్‌తో నివాళులర్పించారు. వీరజవాన్ కార్తీక్‌ను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశ రక్షణ కోసం ఆర్మీలో చేరాలని గ్రామ పెద్దలు యువతకు సూచించారు. కార్యక్రమంలో జైభీమ్ సేవా సంఘం, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

స్థానిక దళితవాడలో ఆదివారం శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు వెంకటకృష్ణ, పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

జిల్లాలోని వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉత్తమ ఉద్యోగులను గణతంత్ర పురస్కారాలకు ఎంపిక చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ మైదానంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ, ఎస్పీ మణికంఠ చందోలు, జాయింట్ కలెక్టర్ విద్యాధరి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులు అవార్డులు స్వీకరించారు. – చిత్తూరు కలెక్టరేట్/ చిత్తూరు అర్బన్


కలెక్టర్ నుంచి అవార్డులు స్వీకరిస్తున్న దీపిక, జేసీ, డీఈవో కార్యాలయం


కలెక్టర్ సుమిత్‌కుమార్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్న మునిసిపల్ కార్మికులు


మురళి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ | కిరణ్‌కుమార్, డీటీ, కలెక్టరేట్ | వరప్రసాద్, డీటీ, కలెక్టరేట్ | సరిత, డీటీ, కలెక్టరేట్ | రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్ | సాయిరాకేష్, జేసీ, కలెక్టరేట్ | పురుషోత్తం, ఆఫీస్ సబార్డినేట్, కలెక్టరేట్ | తిలక్, ఆఫీస్ సబార్డినేట్, కలెక్టరేట్ | మనోజ్‌కుమార్, ఆపరేటర్, కలెక్టరేట్ | బాబు, ఆఫీస్ సబార్డినేట్, కలెక్టరేట్ | మునిచంద్ర, ఈఈ, చిత్తూరు | కోటేశ్వరరావు, ఏడీ, హార్టికల్చర్


సుబ్బరాజు, డ్రైవర్, ఐ అండ్‌పీఆర్ | కరీముల్లా, టీఏస్, ఐఅండ్‌పీఆర్ | విజయచంద్రలోహిత్, ఇంటర్‌కార్యాలయం | డాక్టర్.లోకేష్, ప్రజా ఆరోగ్య శాఖ అధికారి | మధుసూదనరావు, డీఈఈ, సమగ్రశిక్ష | రాజాజీ, సోషల్‌వెల్ఫేర్ | నిరంజన్‌కుమార్, ఎన్‌టీఆర్ సేవాట్రస్ట్ | హిమగిరి, ఎలక్షన్ డీటీ, చిత్తూరు | క్రిష్ణమూర్తి, డిపో మేనేజర్, చిత్తూరు | అల్తాఫ్, సీఐ, టూ డిపో, చిత్తూరు | సుమంత్, సివిల్‌సప్లయ్స్ | ప్రవీణ్, సివిల్‌సప్లయ్స్


కుసుమ కుమారి, ఈవోపీఆర్డీ, ఐరాల | ఈశ్వర్, ఎస్ఐ, ఐరాల | నరసింహులు, ఎంవీఐ, చిత్తూరు | సాగరిక, హెచ్ఓ, బంగారుపాళ్యం | జయరామయ్య, సీఐ | నెట్టికంటయ్య, సీఐ | భాస్కర్, సీఐ | ఉమామహేశ్వరరావు సీఐ | నిత్యబాబు, సీఐ | మల్లికార్జున, ఎస్ఐ | ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎస్ఐ | కరీమున్నీసా, ఎస్ఐ


దేవరాజులు రెడ్డి, ఏఎస్ఐ | మధుబాబు, హెచ్‌సీ | వరప్రసాద్, హెచ్‌సీ | దినేష్‌కుమార్, హెచ్‌సీ | కృష్ణమూర్తి, పీసీ | బాలకృష్ణ, పీసీ | ఇరఘురామ్, పీసీ | పుష్పరాజ్, డీపీవో | లావణ్య, ఎస్టీఎఫ్ | సెంథిల్‌కుమార్, హెచ్‌జీ | గౌస్, జైళ్ల వార్డెన్